అయ్యో బిడ్డా..!

- కౌన్సెలింగ్ ఇచ్చినా వినని తల్లిదండ్రులు
- కుటుంబపోషణ భారమై పసికందును రోడ్డుపై వదిలిన తల్లి
- చైల్డ్ హోం కేర్‌కు తరలింపు

శిశువుతో అధికారులు, కుటుంబ సభ్యులు

అచ్చంపేట రూరల్, మార్చి 6 : కుటుంబపోషణ భారమై చిన్నారిని రోడ్డుపై వదిలేసిన అవమానీయ ఘటన నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేటలో చోటుచేసుకున్నది. అచ్చంపేట ఐసీడీఎస్ సీడీపీవో దమయంతి కథనం మేరకు.. నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని లింగాల మండలం ఎర్రపెంటకు చెందిన చెంచు గిరిజన మహిళ భర్తతో కలిసి వారం రోజుల కిందట అచ్చంపేటకు వచ్చారు. కాగా, కుటుంబ పోషణ భారం కావడంతో మంగళవారం అర్ధరాత్రి అచ్చంపేట అంబేద్కర్ చౌరస్తాలోని పోస్టాఫీస్ సమీపంలో రోడ్డుపై రెండునెలలు శిశువు(పాప)ను వదిలివెళ్తుండగా స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సీడీపీవో దమయంతికి విషయాన్ని చెప్పగా.. చైల్డ్ ప్రొటెక్షన్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు శిశువును బాలసదన్‌కు తరలించారు. బుధవారం చిన్నారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులను పిలిచి కౌన్సెలింగ్ ఇచ్చినా.. పాపను తీసుకెళ్లేందుకు ఒప్పుకోలేదు. ఇప్పటికే ఇద్దరు పిల్లలు ఉన్నారని, మూడో పాపను పోషించేందుకు ఇబ్బంది అవుతుందని.. అందుకే రోడ్డుపై వదిలివెళ్లామని తల్లిదండ్రులు చెప్పారు. దీంతో చేసేదేమీలేక చిన్నారిని మహబూబ్‌నగర్ చైల్డ్ హోం కేర్‌కు తరలించినట్లు సీడీపీవో దమయంతి తెలిపారు. కార్యక్రమంలో ఏసీడీపీవో కమల, సిబ్బంది ఉన్నారు.

కోడ్ ఉన్నా.. పనులు ప్రారంభం

- పట్టించుకోని అధికారులు

కొల్లాపూర్, మార్చి 6: ఎన్నికల కోడ్ అమలులో ఉన్నా అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉమ్మడి మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నేపథ్యంలో గత నెల 27వ తేదీ నుంచి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలులో ఉంది. ఎన్నికల కోడ్ అమలులో ఉండగా అభివృద్ధి పనులు చేపట్టారాదనే నిబంధన ఉన్నా కొల్లాపూర్ మండలం ముక్కిడిగుండంలో బుధవారం ఎన్ఆర్‌జీఎస్ పథకం ద్వారా మంజూరైన సీసీరోడ్ల నిర్మాణ పనులను అధికారపార్టీకి చెందిన ఎంపీటీసీ సభావట్ భోజ్యా నాయక్,మాజీ సర్పంచులు శారదాలోకేశ్, ఓరే వెంకటస్వామితో పాటు గ్రామ కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. ఎన్నికల నియమావళి అమలులో ఉన్నా పనులు ప్రారంభించడం కోడ్‌ను దిక్కరించండం కాదా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఎన్నికల కోడ్ అమలు చేయాల్సిన అధికారులే దీనికి సమాధానం చెపాలంటున్నారు.

కోడ్‌కు ముందుగానే పనులు మంజూరు

సీసీ రోడ్ల పనుల ప్రారభంపై పీఆర్ఏఈ శివకృష్ణను వివరణ కోరగా ఎన్ఆర్ఈజీఎస్ కింద ముక్కిడిగుండంలో మూడు సీసీ రోడ్ల నిర్మాణాలకు గానూ రూ.15లక్షలు గత నెల 5వ తేదీన మంజూరు కాగా రెండు రోజుల తరువాత పనులను అగ్రిమెంట్ చేసుకున్నారు. ఆ పనులను బుధవారం ప్రారంభించారు. దీనికి ఎన్నికల కోడ్‌కు ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. కాగా పనుల ప్రారంభంపై ఎంపీడీవో పట్టాభిరామారావు, పంచాయతీ కార్యదర్శి గోపాల్‌ను వివరణ కోరగాముక్కిడిగుండంలో బుధవారం సీసీరోడ్ల నిర్మాణ పనులు చేపట్టినట్లు తమ దృష్టికి రాలేదన్నారు.

ముక్కిడిగుండంలో సీసీరోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎంపీటీసీ, మాజీ సర్పంచులు

అడవిలో ప్లాస్టిక్ వాడరాదు

- జిల్లా అటవీ శాఖ అధికారి రోహిత్

లింగాల, మార్చి 6: అటవీ ప్రాంతంలో ప్లాస్టిక్ వాడడం నిషేదమని జిల్లా అటవీ శాఖ అధికారి రోహిత్ గోపిడి బుధవారం ప్రకటనలో తెలిపారు. నల్లమల లోతట్టు ప్రాంతంలోని భౌరాపూర్ చెంచు పెంటలో ఈ నెల 7,8న మహా శివరాత్రి ఉత్సవాలు జరుగుతున్నాయన్నారు.దీనిని దృష్టిలో పెట్టుకొని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు వచ్చే అవకాశాలు ఉన్నందున రెండు రోజుల పాటు అడవిలోకి వెళ్లేందుకు అనుమతులు ఇచ్చినట్లు తెలిపారు. భక్తులు భౌరాపూర్ వెళ్లేటప్పుడు అడవిలోకి ప్లాస్టిక్ కవర్లు, మద్యం సేవించడం,అడవికి నిప్పు పెట్టడం లాంటివి చేయరాదన్నారు. భక్తులకు ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు అడివిలోకి అనుమతులు ఉంటాయని, పర్యావరణానికి ఆటంకం కల్గకుండా భక్తులు సహకరించాలని కోరారు.

నీటిఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలి

- అదనపు కలెక్టర్ కుమార్‌దీపక్

బిజినేపల్లి, మార్చి 6: వేసవి దృష్ట్యా గ్రామాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలని అదనపు కలెక్టర్ కుమార్‌దీపక్ అధికారులను ఆదేశించారు. బుధవారం మండలంలోని మంగనూర్ గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ఆ ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా మిషన్ భగీరథ అధికారులతో మాట్లాడి తాగునీటి సమస్యను లేకుండా చూడాలని , పైప్‌లైన్ లీకేజీలు లేకుండా చూడాలని, బోరు మోటర్లు వెంటనే రిపేరు చేయించాలని ఆదేశించారు. అనంతరం ప్రాథమిక పాఠశాలను సందర్శించి మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీవో ఖతాలప్ప, శ్రీనివాస్‌రెడ్డి, కురుమూర్తి ఉన్నారు.

ప్రతిఒక్కరూ భక్తిభావం పెంపొందించుకోవాలి

పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కశిరెడ్డి

- ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి

వెల్దండ, మార్చి 6 : ప్రతిఒక్కరూ భక్తి భావం పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో బుధార్‌పేట ఆంజనేయస్వామి ఆలయ ఆవరణలో నిర్వహించిన మల్లికార్జున జ్యోతిర్లింగ మహాపడి పూజ, ఇరుముడి కార్యక్రమంలో ఆ యన పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలో జెడ్పీవైస్ బాలాజీసింగ్, భూపతిరెడ్డి, వెంకటయ్యగౌడ్, మోతిలాల్, పురుషోత్తం, విష్ణుగౌడ్, పుల్లయ్య, భరత్‌గౌడ్ ఉన్నారు.

శివపార్వతుల పంచలోహ విగ్రహాలు వితరణ

పంచలోహ విగ్రహాలను అందజేస్తున్న దాతలు

అచ్చంపేటరూరల్, మార్చి 6: మండలంలోని ఉమామహేశ్వర ఆలయానికి మాజీ మంత్రి , బీఆర్ఎస్ నాయకుడు నాగం శశిధర్ రెడ్డి బుధవారం శివపార్వతుల పంచలోహ విగ్రహాలను ఆలయ చైర్మన్ సుధాకర్, ఈవో శ్రీనివాసరావులకు అందజేశారు. అనంతరం శివపార్వతుల విగ్రహాలకు పూజలు నిర్వహించారు. అనంతరం నాగం శశిధర్‌రెడ్డిని సన్మానించారు. కాగాశివరాత్రికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆల య చైర్మన్ సుధాకర్, ఈవో శ్రీనివాసరావు బుధవారం ప్రకటనలో తెలిపారు.

భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలి

- డీఈవో గోవిందరాజులు

కొల్లాపూర్, మార్చి 6: నైపుణ్యాలను మెరుగు పరుచుకుంటూ భవిష్యత్‌కు మంచి బాటలు వేసుకోవాలని జిల్లా విద్యాధికారి గోవిందరాజులు విద్యార్థులకు సూచించారు. బుధవారం జిల్లా సెక్రోరియల్ అధికారి షర్ఫొద్దీన్‌తో కలిసి ఆయన పట్టణంలోని రాణి ఇందిరాదేవి ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఫ్రీ ఫైనల్ పరీక్షలు రాస్తున్న పదో తరగతి విద్యార్థుల ప్రశ్నాపత్రాలను ఆయన పరిశీలించారు. అనంతరం పాఠశాల రికార్డులను తనిఖీ చేసి ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు డీఈవోను సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఇమ్మానియేల్,ఉపాధ్యాయుడు బృంగి కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కల్యాణం

కల్యాణోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

తాడూరు, మార్చి 6 : మండల కేంద్రంలోని భోగలింగేశ్వర స్వామి ఆలయంలో బుధవారం మాఘ ఏకాదశిని పురస్కరించుకొని శివ పార్వతుల కల్యాణం వైభవంగా నిర్వహించారు. అర్చకులు శంకరయ్య స్వామి, గవ్వ మఠం విశ్వనాథ శాస్త్రి ఆధ్వర్యం లో స్వామి, అమ్మవార్ల కల్యాణం జరిపించా రు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అచ్చంపేటలో మన ఊరు-మన ఇసుక

మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ

- ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

అచ్చంపేట రూరల్, మార్చి 6 : నియోజకవర్గంలో త్వరలో మనఊరు-మన ఇసుక కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ తెలిపారు. బుధవారం అచ్చంపేట పట్టణంలోని ఆయన ఇంట్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ పారదర్శకంగా ఇసుక సరఫరా చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. నియోజకవర్గంలోని 8 మండలాల ప్రజలకు తక్కువ ధరకు ఇసుక అందించేందుకు చర్య చేపడుతామన్నారు. గృహ అవసరాలతో పాటు ప్రభుత్వ అభివృద్ధి, నిర్మాణ పనులకు మాత్రమే వినియోగించేలా సీఎం రేవంత్ రెడ్డి సూచన మేరకు కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇసుక అక్రమ రవాణకు తావులేకుండా మనఊరు-మన ఇసుక ద్వారా అనుమతి తీసున్న వారికి ఇసుకను అందుబాటులో తెస్తామన్నా రు. ఈ పథకం ద్వారా ప్రజలు, ప్రభుత్వానికి లబ్ధి చేకూరుతుందన్నారు. అనుమతులు లేకుండా ఎవ్వరైనా ఇసుకను రవాణ చేస్తే మై నింగ్, పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో నాయకులు మోపతయ్య, హరిశ్చంద్ర, రామనాథం, భరత్‌కుమార్, సంబు వెంకటరమణ, రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

స్త్రీలకు విశిష్ట గౌరవం

- జిల్లా న్యాయసేవా అధికార సంస్థ కార్యదర్శి సబిత

మాట్లాడుతున్న జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సెక్రెటరి సబిత

నాగర్‌కర్నూల్‌టౌన్, మార్చి 6 : ప్రాచీన కాలం నుంచి స్త్రీలకు విశిష్ట గౌరవం లభిస్తున్నదని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి సబిత అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ, ఆర్ట్స్ కళాశాలలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని న్యాయసేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు.

నాగర్‌కర్నూల్‌లో..

నాగర్‌కర్నూల్‌టౌన్, మార్చి 6 : మహిళలు అన్ని రంగాల్లో ఎదగాలని డీహెచ్ఈడబ్ల్యూ కోఆర్డినేటర్ శ్వేత అన్నారు. ప్రభుత్వసైన్స్ డిగ్రీ కళాశాలలో వ్యాసరచన, ముగ్గుల పోటీలు నిర్వహించారు.

కొల్లాపూర్‌లో..

కొల్లాపూర్, మార్చి 6: క్లాస్మేట్ క్లబ్, ఆర్టీసీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ మహెమూదాబేగం, పాల్గొన్నారు.

ఘన సన్మానం

కల్వకుర్తి రూరల్, మార్చి 6 : పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ ఉద్యోగులను, ప్రయాణికులను డీఎం సుభాషిని సన్మానించారు. కార్యక్రకమంలో వైద్యురాలు యశోధబాయి పాల్గొన్నారు.

ఓటుహక్కుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి

- కలెక్టర్ ఉదయ్‌కుమార్

నాగర్‌కర్నూల్, మార్చి 6: ఓటు హక్కు వినియోగంపై విస్తృతంగా అవగాహన కా ర్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఉదయ్‌కుమార్ బుధవారం ప్రకటనలో అధికారులను ఆదేశించారు. త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచడమే ధ్యేయంగా అధికారులు కార్యక్రమా లు నిర్వహించాలని పేర్కొన్నారు. ఓటరు అవగాహన కార్యక్రమం స్వీప్‌లో భాగంగా జిల్లా కేంద్రంలోని లిటిల్‌ఫ్లవర్ హైస్కూల్‌లో గురువారం ఉదయం 9:30 గంటలకు ముగ్గులపోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఓటింగ్ శాతం పెంచడమే ధ్యేయంగా కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తుంన్నారు.

ఉమా మహేశ్వరుడిని దర్శించుకున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

అచ్చంపేట రూరల్, మార్చి6: మండలంలోని ఉమా మహేశ్వరాలయాన్ని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బుధవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్, ఈవో శ్రీనివాసరావు సన్మానించారు. కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

వరిలో కాలిబాట పాటించండి

వంగూరు, మార్చి 6 : యాసంగిలో వరిని సాగు చేసిన రైతులు కాలిబాట పద్ధతిని అలవాటు చేసుకుంటే తెగుళ్లను నివారించడంతో పాటు అధిక దిగుబడి పొందవచ్చని వ్యవసాయాధికారి తనూజ పేర్కొన్నారు. బుధవారం పొల్కంపల్లిలో నాగయ్య సాగు చేసిన వరి పంటను బుధవారం పరిశీలించి పంటలో కాలిబాటను తీయించారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

బిజినేపల్లి, మార్చి 6: మండలంలోని చిన్నపీరు తండా గ్రామ పంచాయతీ పరిధిలోని రాంసింగ్ తండాలో చేపడ్తున్న సీసీ రోడ్డు పనులను బుధవారం స్థానిక నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూ. 5లక్షల గ్రామీణ ఉపాధిహామీ పథకం నిధుల ద్వారా సీసీ రోడ్డు నిర్మాణం చేపడ్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గోవిందు ల్గొన్నారు.

సభ్యత్వ నమోదు

వంగూరు, మార్చి 6 : ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో ఎస్‌జేటీయూ ముందుంటుందని సంఘం జిల్లా నాయకులు రాజేందర్ అన్నారు. ఆయా గ్రామాల పాఠశాలల్లో బుధవారం సంఘం నేతలు సభ్యత్వ నమోదు చేశారు .కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చెన్న కేశవులు, రమేశ్‌నాయక్, శశాంక్‌రెడ్డితో పాటు ఉపాధ్యాయులు ప్రశాంత్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

తిమ్మాజిపేట, మార్చి 6 : మండల కేంద్రంలోని ఎమ్మార్సీలో మెసెంజర్‌గా పనిచేస్తున్న చంద్రమ్మకు ఉపాధ్యాయులు బుధవారం రూ.37వేల ఆర్థిక సాయం అందజేశారు. ఇటీవల చంద్రమ్మ కుటుంబ సభ్యులు ఇద్దరు మృతి చెందడంతో విషయం తెలుసుకున్న మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు ఎంఈవో శ్రీనివాసులుతో కలిసి ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు నర్సింహారెడ్డి, రమేశ్ , శ్రీనివాస్, వేణుగోపాల్ పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే బీరానికి ఘనసన్మానం

బీరాన్ని సన్మానిస్తున్న ఎంపీపీ రజితాభాస్కర్‌గౌడ్

కొల్లాపూర్,మార్చి 6: కొల్లాపూర్ ఎంపీపీగా ఎన్నికైన రజితాభాస్కర్ గౌడ్ దంపతులు బుధవారం పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డిని కలిసి సన్మానించారు. కార్యక్రమంలో అభిలాశ్‌రావు, రామచందర్‌యాదవ్ పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టళ్లకు నిధులు కేటాయించాలి

హాస్టల్ ఎదుట నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్వీ నాయకులు

కొల్లాపూర్, మార్చి 6: ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని బీఆర్వీఎస్ జిల్లా నాయకుడు డి.శేఖర్, స్వేరో స్టూడెంట్ యూనియన్, పీయూ విద్యార్థి నాయకులు డి.దాస్ డిమాండ్ చేశారు. బుధవారం బీఆర్వీఎస్, ఎస్ఎస్‌యూ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎస్సీ బాలికల వసతి గృహం ఎదుట విద్యార్థినులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హాస్టళ్లకు సొంత భవనాలు లేక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. పెరిగిన నిత్యావసర ధరలకనుగుణంగా కాస్మోటిక్,మెస్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. వసతి గృహాలపై అధికారుల పర్యవేక్షణ సక్రమంగా లేదన్నారు. డిప్యూటేషన్ పేరుతో ఒకే వార్డెన్‌కు రెండు హాస్టళ్ల బాధ్యతలను అప్పగించడంవల్ల విద్యార్థులపై పర్యవేక్షణ కరువైందన్నారు. వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్టులను భర్తీ చేయాలని, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.

శ్రీశైలం..భక్త శోభితం

హంసవాహన సేవలో భక్త జనం

శ్రీశైలం, మార్చి 6 : శ్రీశైలక్షేత్రం భక్తజనం శివనామ స్మరణతో పులకించి పోయింది. ఉత్సవాల ఆరోరోజు బుధవారం భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లు పుష్ప పల్లకీలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా స్వామి అమ్మవార్లకు అత్యంత సన్నిహితులైన చెంచు కళాకారుల జానపదాలు, కోలాటాలు, జాంజ్‌పథక్, వివిధ విన్యాసాలు భక్తులను ఆకట్టుకున్నాయి. గురు భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లకు పూజలు నిర్వహించి గజ వాహన సేవ నిర్వహించనున్నట్లు ఈవో పెద్దిరాజు తెలిపారు. తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర, రాష్ట్రాల నుంచి భక్తులు తరలిరావడంతో పురవీధులు కికిటలాడాయి. భక్తులు తగిన వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని మహిళ మృతి

పెద్దకొత్తపల్లి, మార్చి 6: మండల కేంద్రం సమీపంలో గుర్తు తెలియని మహిళ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఘటన బుధవారం చోటు చేసుకున్నది. పోలీసుల కథనం పెద్దకొత్తపల్లి సమీపంలోని ఘనపురం చెరువు కొల్లాపూర్‌కు వెళ్ళే రోడ్డు వద్ద మతిస్థిమితం లేని ఒక మహిళ రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు స్థానికుల సమాచారం మేరకు వెళ్లి పరిశీలించగా గుర్తు తెలియని మహిళగా గుర్తించినట్లు ఎస్సై సతీశ్ తెలిపారు.

వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠ

పెద్దకొత్తపల్లి, మార్చి 6: మండలంలోని దేవునితిర్మలాపూర్ శివాలయంలో బుధవారం ధ్వజస్తంభ ప్రతిష్ఠా వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా వేదపండితు లు ధ్వజస్తంభం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సత్యం, ఆంజనేయులు, పాల్గొన్నారు.

పిలిస్తేపలికే దైవం రామలింగేశ్వరుడు

- మరో దక్షిణకాశీగా ప్రసిద్ధి
- నేటి నుంచి బ్రహ్మోత్సవాలు
- 8న శివపార్వతుల కల్యాణం
- 12న చిన్నతేరు.. 14న పెద్ద తేరు..

బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన ఆలయం

వెల్దండ, మార్చి 6 : తెలంగాణ సాంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా ఆహ్లాదకరమైన వాతావరణంలో భక్తుల కొంగుబంగారంగా మరో దక్షిణకాశీ పవిత్ర పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధి చెందిన 'గుండాల అంబరామలింగేశ్వరస్వామి' బ్రహ్మోత్సవాలు ఈ నెల 7నుంచి ప్రారంభమై 21 వరకు వరకు బ్రహ్మోత్సవాలు కొనసాగనున్నాయి. జిల్లాలో ని వెల్దండ సమీపంలో మహా పుణ్యక్షేత్రం ఉన్నది. ఉత్సవాలకు కల్వకుర్తి ఆర్టీసీ డిపో నుంచి ప్రత్యేక బస్సులను నడపనున్నారు.

ఆలయ చరిత్ర..

11వ శతాబ్దానికి చెందిన ఆలయంగా చరిత్ర చెబుతుంది. దక్షిణ కాశీ పుణ్యక్షేత్రంలో ఉన్న పవిత్రజలాల నుంచి గుండాలలోని సప్తగుండాలకు భూగర్భం ద్వారా ఉందని ఇక్కడ గుం డాలలో బెత్తం వేస్తే కాశీలో తేలుతుందని చరిత్ర చెబుతుంది. ఇక్కడి గుప్తగుండాలను అధారంగా రామలింగేశ్వర ఆలయం నిర్మించబడింది. ప్రాజ్ఞుబాలయం ఆలయంలో 9జ్యోతిర్లింగాలు, శివుడు, గణపతి, పార్వతీదేవీల విగ్రహాలు, నవగ్రహాలు, ఆంజనేయస్వామి, వీరభద్రస్వామి విగ్రహాలు ఉన్నాయి.

బ్రహ్మోత్సవాల వివరాలు..

ఈ నెల 8న రాత్రి 10 గంటలకు అంబరామలింగేశ్వరస్వామి కల్యాణోత్సవం, 12న పుష్పరథోత్సవం (చిన్నతేరు), 14న రాత్రి 2గంటలకు పెద్దరథోత్సవం (పెద్దతేరు), 21న అమ్మవారికి వడిబియ్యం, మహానివేదన , పల్లకీసేవ, పండిత సన్మానంతో ఉత్సవాలు ముగుస్తాయని ఆలయ ఈవో ప్రసాద్ పేర్కొన్నారు. బ్రహ్మోత్సవాలకు భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చి స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలన్నారు. జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ఈ సందర్భంగా జాతరకు ఎమ్మెల్యే కశిరెడ్డినారాయణరెడ్డిని ఆలయ కమిటీ తరపున, బుధవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసిన ఆహ్వానపత్రికను అందజేశారు.

బస్సులో వ్యక్తి మృతి

బస్సులో మృతి చెందిన హరికృష్ణ

బిజినేపల్లి, మార్చి 6: ఆర్టీసీ బస్సులో వ్యక్తి మృతి చెందిన ఘటన బిజినేపల్లి మండల కేంద్రంలో బుధవారం చోటు చేసుకున్నది. స్థానికుల కథనం మేరకు వనపర్తికి చెందిన హరికృష్ణ(40) మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఓ మద్యం దుకాణంలో పనిచేసుకుంటూ జీవనం సాగించేవాడు. గత వారం రోజులుగా మద్యానికి బానిసై స్థానిక రైల్వేస్టేషన్‌లోనే పడుకుంటున్నట్లు తెలిపారు. విషయం తెలిసిన తల్లి అనసూయమ్మ జిల్లా కేంద్రానికి వెళ్లి కుమారుడిని బస్సులో ఎక్కించుకొని బిజినేపల్లి మండల కేంద్రానికి వస్తున్నారు. ఈ క్రమంలో బిజినేపల్లి బస్టాండ్‌లో బస్సు దిగమని హరికృష్ణను లేపగా ఎంతకూ లేవకపోవడంతో స్థానికులు వెంటనే దవాఖానకు తరలించారు. పరీక్షించిన డాక్టర్లు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు.

కొడుకును కడతేర్చిన తండ్రి

మృతి చెందిన శివ

బిజినేపల్లి, మార్చి 6 : తాగిన మైకంలో తండ్రి కొడుకును కడతేర్చిన ఘటన నాగర్‌కర్నూల్ జిల్లాలో చోటు చేసుకున్నది. స్థానికుల కథనం మేరకు.. వడ్డెమాన్‌కు చెందిన నాగయ్య మద్యం మత్తులో భార్య తిరుపతమ్మతో గొడవకు దిగాడు. అయితే అతడి కొడుకు శివ(22) తండ్రికి సర్దిచెప్పే ప్రయత్నం చేశాడు. దీంతో ఆగ్రహానికి గురైన నాగయ్య పక్కనే ఉన్న కత్తితో కొడుకు ఛాతిపై బలంగా పొడిచాడు. తీవ్రంగా గాయపడిన అతడిని నాగర్‌కర్నూల్ జనరల్ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు.

IN THE COURT OF THE PRL. JUNIOR CIVIL JUDGE AT JADCHERLA
O.S.No. 97 of 2022
Between:
Smt. Chiluka Rekha ... Plaintiff
AND
Lingampally Gopal Reddy & Others ...Defendants
To
1. Smt. Mallepally Alivelu w/o Madhava Reddy, age: 61 years, occ: House Wife, R/o H.No.2-20, Khanapur (V), Bijinepally (M), Nagarkurnool Dist., (D2)
...Defendants No. 2
NOTICE
Whereas, the above-named plaintiff filed the above suit for partition and separate possession and claiming her share in the suit lands and in which you are arrayed as D2. In the suit, you are intentionally avoiding to receive the suit summons from the court. The above suit stands posted on **22-03-2024** for your appearance before the Hon'ble Court. You are informed to appear on **22-03-2024 at 10:30 am** before the said Hon'ble court either in person or through council, failing which the matter will be decided in your absence as per law.
"By the order of the Hon'ble Court"
B. YADI REDDY, B.Com, LL.B
Advocate & Notary, (Appointed by Govt. of A.P.)
GOMS. No:2560/2011 of AP. INDIA
HNo:1-48, Gandhi Nagar, Jadcherla, Dist. Mahabubnagar-509301. Cell: 9440424678

PUBLIC NOTICE
My client Naveen Kumar Chinthoju S/o Chinthoju Bhanu Murthy, aged: 37 years, Occu: Business, R/o. H.No. 9-89/5, Market Road, Kalwakurthy Town & Mandal, Nagarkurnool Dist, Telangana State have Lost his Inter Vocational Course Original Certificate having Roll No. 1722339873 & Adm No. 17220622520-2, and his Transfer Certificate at Kalwakurthy Bus Stand on 26-02-2024 when he intending to move Hyderabad in a RTC Bus, if any body have seen, found or traced out the above Vocational Course Original Certificate having Roll No. 1722339873 & Adm.No. 17220622520-2, and his Transfer Certificate the same may be informed below numbers , the informed person will be suitably rewarded.
J. SHANKARAIAH, B.Com, L.L.B,
Advocate / Notary
Kalwakurthy Town & Mandal
Nagarkurnool Dist. TS
Cell No. 9394825107, 9110311077

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
CHANGE OF NAME
★ Old Name : MOHAMMED JUNEID S/o KHAJA PASHA, New Name : **MOHAMMED JUNAID** S/o **MOHAMMED KHAJA PASHA,** Passport No: **H7050329** , R/o 6-1-81/3/B/2 Ganesh Nagar Street, MAHABUBNAGAR.
NT-MBNR
WANTED
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-311802-All
ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప